డిసెంబరు 30, 2016.
చెన్నై, భారతదేశం.

పత్రికా ప్రకటన

## ఆరు భారతీయ బాషల్లో ఉద్యోగ మార్గదర్శక ఉపకరణాన్ని విడుదల చేసి, సముదాయాలకు ఎక్కువ సమాచారంతో కూడిన నిర్ణయాలను తీసుకునేందుకు అవకాశం కల్పించిన పియర్‌సన్ అకాడమి ఇండియా

పియర్‌సన్ క్లినికల్ అండ్ ట్యాలెంట్ అసెస్‌మెంట్ వారి సేవా విభాగపు మానసిక విశ్లేషణల ప్రచురణ సంస్థ పియర్‌సన్ అకాడమి ఇండియా (పిఎఐ) నేడు మై ఛాయిస్ మై ఫ్యూచర్ (ఎంసిఎంఎఫ్) పేరిట భారతీయులకు ఉద్యోగ మార్గదర్శనం అందించే ఆన్‌లైన్ వ్యక్తిత్వ మౌల్యమాపన పరిష్కరణలను ఆరు భారతీయ భాషల ఎడిషన్లను ప్రారంభించింది. పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు మరియు వృత్తి నిపుణులకు తమ వాస్తవ వ్యక్తిత్వాన్ని అన్వేషించుకునేందుకు మరియు వారి వ్యక్తిత్వపు లక్షణాలను వారి ఉద్యోగానికి మరింత చేరువ అయ్యేలా తమను తాము తీర్చి దిద్దుకునేందుకు ఎంసిఎంఎఫ్  సహకారాన్ని అందిస్తుంది. ఐఐటి మద్రాస్‌లో నిర్వహించిన 26వ వార్షిక నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సైకాలజిస్ట్స్ (ఎన్ఎఒపి) సమ్మేళనంలో దీన్ని ప్రారంభించగా దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు, పాఠశాల మరియు మానసిక ఆరోగ్య వృత్తి నిపుణులు పాల్గొన్నారు.

ఎంసిఎంఎఫ్ భారతీయ భాషల సంచికలతో విద్యార్థులు, వృత్తి నిపుణులు తమ వ్యక్తిత్వాన్ని ఆంగ్లంలో మాత్రమే కాకుండా హిందీ, బెంగాలి, కన్నడ, మలయాళం, తమిళం మరియు తెలుగు భాషల్లో పరీక్షించుకోవచ్చు. ఈ అదనపు భాషల ఎడిషన్లు ఆంగ్లంలో మై ఛాయిస్ మై ఫ్యూచర్ ప్రకటనను అనుసరిస్తాయి మరియు లక్షలాది

మంది విద్యార్థులు మరియు వృత్తి నిపుణులకు సమాచారంతో కూడిన అర్థవంతమైన నిర్ణయాలను తీసుకునేందుకు సిద్ధం చేస్తుంది. ఎంసిఎంఎఫ్ భారతీయ భాషల ఎడిషన్లు ఉద్యోగ మార్గదర్శక ఉపకరణాల అంతరాలను భర్తీ చేయటం ద్వారా భారతదేశంలో ఆంగ్లాన్ని మాట్లాడే ప్రజలను చేరనున్నాయి.

ఎంసిఎంఎఫ్ మరియు దాని భారతీయ భాషల ఎడిషన్లను చేర్చటం ద్వారా పియర్‌సన్ అకాడమి ఇండియా (పిఎఐ) కె-12 మరియు ఉన్నత విద్య విభాగాలకు ఉద్యోగ మార్గదర్శనం చేస్తుంది. ఈ వైజ్ఞానిక మరియు సాంస్కృతికంగా ప్రస్తుతం ఉన్న ఉద్యోగ మార్గదర్శన పరిహారాలను పాఠశాలలు మరియు ఇతర సంస్థలకు భారతదేశ వ్యాప్తంగా తోడ్కొని వెళ్లే పిఎఐ సరైన ఉద్యోగపు ఎంపికలను చేసుకునేందుకు శ్రమించే లక్షలాది మందికి, అందులోనూ ఆంగ్ల భాషపై పరిమిత జ్ఞానం ఉండే విద్యార్థులకు పూర్తి సహకారాన్ని అందిస్తుంది.

## మై ఛాయిస్ మై ఫ్యూచర్ గురించి

ఎంసిఎంఎఫ్ లోతైన అధ్యయనంపై ఆధారపడి ఉంది మరియు భారతదేశ వ్యాప్తంగా 4200కుపైచిలుకు విద్యార్థుల నుంచి మౌల్యమాపన చేయబడినది. భారతదేశం విషయానికి వస్తే ఉద్యోగాలను రూపొందించే ఎంసిఎంఎఫ్ పన్నెండు వ్యక్తిత్వపు లక్షణాలను మౌల్యమాపనం చేస్తుంది. ఈ పన్నెండు లక్షణాలను నాలుగు మౌలిక వ్యక్తిత్వ లక్షణాలు మరియు ఎనిమిది ఉద్యోగ ఆధారిత వ్యక్తిత్వ లక్షణాలుగా విభజించారు. మౌలిక వ్యక్తిత్వ లక్షణాలు వ్యక్తికి ఎటువంటి ఉద్యోగానికి వెళ్లినా ముఖ్యంగా పరిగణలోకి తీసుకోవలసి ఉంటుంది. ఉద్యోగ ఆధారిత వ్యక్తిత్వపు లక్షణాలు ఆయా ఉద్యోగాలకు సంబంధించి ఉంటాయి. ప్రతి వ్యక్తిత్వ లక్షణాన్ని ఆరు సందర్భాల్లో లెక్కిస్తారు.

30 నిమిషాల మౌల్యమాపనం తరువాత చివరిగా టెస్ట్ తీసుకున్న వారు ఆటోమేటిక్ అయిన, సమగ్ర మరియు పర్సనలైజ్డ్ వ్యక్తిత్వ నివేదికను అందుకుంటారు. పిఎఐ టెస్ట్ తీసుకునేవారు గుర్తింపు పొందిన ఎంసిఎంఎఫ్ కౌన్సెలర్ల దేశ వ్యాప్త నెట్‌వర్క్‌కు అనుసంధానిస్తూ ఈ టెస్ట్ తీసుకునేవారు డేటా- బ్యాక్డ్ కెరీర్ కౌన్సిలింగ్‌ను ఎంసిఎంఎఫ్ పర్సనాలిటీ రిపోర్ట్ ఆధారంపై పొందుతారు.

## ఎంసిఎంఎఫ్ అనుకూలతలు

- ఈ టెస్టుకు హాజరయ్యే వారు విద్యార్థి లేదా వృత్తి నిపుణులైనా వారు ప్రభావితం చేసే వ్యక్తిత్వపు లక్షణాల గురించి సమగ్ర సమాచారాన్ని పొందగలుగుతారు, దీని ద్వారా వారు సమాచారయుక్త మరియు ఉద్దేశపు ఉద్యోగానికి సంబంధించి నిర్ణయాలను తీసుకోవచ్చు.

- తల్లిదండ్రులు వారి పిల్లల ఉద్యోగానికి సంబంధించిన ఆసక్తుల గురించి సమగ్ర సమాచారాన్ని పొందుతారు మరియు వారి బిడ్డ వ్యక్తిగత ఎదుగుదలకు మరియు ఉద్యోగ సంబంధిత ఎంపికలకు మద్దతు ఇచ్చేందుకు సహకరిస్తుంది.
- పాఠశాల మరియు ఉద్యోగపు కౌన్సెలర్లు విద్యార్థు మరియు ఇతర వ్యక్తుల వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవటం ద్వారా పరిణామకారి, అర్థవంతమైన ఉద్యోగపు కౌన్సెలింగ్ మరియు సలహాలను ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తుంది.

## ఎంసిఎంఎఫ్ భారతీయ భాషల ఎడిషన్లను వినియోగించుకోవటం ద్వారా కలిగే ప్రయోజనాలు

- భాషల ఎంపికలు పరీక్షకు హాజరయ్యేవారి ఆసక్తులు మరియు వ్యక్తిత్వపు పరిమాణాలను ఎక్కువ కచ్చితత్వంతో ఆంగ్ల భాషకు తగిన విధంగా అవకాశం పొందలేని వారికి అనుకూలతలను కల్పిస్తుంది.
- ప్రాంతీయ భాషల మాధ్యమాల్లో నేర్చుకునే విద్యార్థులకు ప్రముఖ విద్యా సంబంధిత మైలు రాళ్లను సరైన ఉద్యోగాన్ని ఎంపిక చేసుకునేందుకు సహకరిస్తుంది.
- ప్రభుత్వం మద్దతు ఇచ్చే కౌశల్య అభివృద్ధి మరియు విద్యా కార్యక్రమాలు తమ పరిధిని విద్యార్థులు మరియు యువతకు నగరాల వెలుపలికి కూడా విస్తరించుకోవచ్చు.
- ఈ ఆన్‌లైన్ అసెస్‌మెంట్‌లో భారతీయ భాషల ఎడిషన్లు భారత కేంద్ర ప్రభుత్వ డిజిటల్ ఇండియా కార్యక్రమాలకు మద్దతుగా తన వంతు చేయూత అందిస్తుంది.

పియర్‌సన్ క్లినికల్ అండ్ ట్యాలెంట్ అసెస్‌మెంట్ కంట్రీ హెడ్ మరియు డైరక్టర్ ఫిలిప్ కురియన్ మాట్లాడుతూ "ఎంసిఎంఎఫ్ భారతీయ భాషల ఎడిషన్లను మార్కెట్‌కు తీసుకు వచ్చేందుకు భారతదేశపు సంవేదనలకు జాగతిక నాణ్యతతో మా ఉత్పత్తులను తీసుకు వచ్చే మా నిబద్ధతకు సాక్షిగా ఉది. భారతీయ విద్యార్థులు మరియు వృత్తి నిపుణులకు వారి ఉద్యోగ ప్రయాణాన్ని సమగ్రతతో ప్రారంభించుకునేందకు మరియు వారి భాషల ఎంపికలను రూపొందించుకునేందుకు ఎంసిఎంఎఫ్ అవకాశం కల్పిస్తుందని" తెలిపారు.

దీని ఆశయాలకు సంబంధించి ఉపన్యసించిన ఐఐటి మద్రాసులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ ఎల్.ఎస్.గణేష్ మాట్లాడుతూ "మా యువతకు వారి వ్యక్తిత్వాలను విశ్వసనీయ విధానంలో అందులోనూ వారి ఉద్యోగపు ముందు చూపుతో పరీక్షించుకోవటం చాలా ముఖ్యం. ఉద్యోగపు ఎంపికలకు వారి వ్యక్తిత్వాలతో సరిపోయేలా చూసుకోవటం అత్యంత అవసరం కాగా దీనితో చేసే వృత్తిపై అభిమానం, ఆసక్తి మరియు ఉద్యోగం చేసే చోట ఎక్కువ ఉత్పాదనకు అవకాశం లభిస్తుందని" వివరించారు.

---

పియర్‌సన్ అకాడమి ఇండియా (పిఎఐ) పియర్‌సన్ క్లినికల్ అండ్ ట్యాలెంట్ అసెస్‌మెంట్ (పిసిటిఎ) వారి సేవా భాగంగా వ్యక్తులకు మానసిక సౌఖ్యత మరియు గరిష్ఠంగా నేర్చుకునేందుకు అవకాశాన్ని సైకలాజికల్ అసెస్‌మెంట్ అండ్ ఇంటర్‌వెన్షన్ సేవలు, వృతి నిపుణలతో కూడిన శిక్షణ మరియు సర్టిఫికేషన్ మరియు కెరీర్ కౌన్సిలింగ్ సేవలను అందిస్తుంది.

పిఎఐ సేవల గురించి మరింత తెలుసుకునేందుకు ఇక్కడ భేటీ అవ్వండి: www.pearsonclinical.in/pai

పియర్‌సన్ క్లినికల్ అండ్ ట్యాలెంట్ అసెస్‌మెంట్ (పిసిటిఎ) గత 100కు పైచిలుకు సంవత్సరాల నుంచి పరీక్షల ప్రకటనలో అగ్రగామిగా ఉంది. ఇది ప్రకటించిన ఎన్నో పరీక్షలు ఇప్పుడు ఆయా రంగాల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందాయి. పిసిటిఎ మానసిక ఆరోగ్యం మరియు మానసిక సౌఖ్యతను సైకలాజికల్ అసెస్‌మెంట్ మరియు ఇంటర్‌వెన్షన్ పరిష్కరణల ద్వారా అందించటం ద్వారా వ్యక్తులకు వ్యక్తిగత, విద్యా

మరియు వృత్తి జీవితంలో పరివర్తన తీసుకు వస్తుంది. పిసిటిఎ ప్రపంచంలోని లెర్నింగ్ కంపెనీ పియర్‌సన్‌లో భాగంగా ఉంది.

పియర్‌సన్ క్లినికల్ అండ్ ట్యాలెంట్ అసెస్‌మెంట్ (పిసిటిఎ) గురించి www.pearsonclinical.inలో తెలుసుకోండి.

---

నోట్: ఎంసిఎంఎఫ్‌ను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాస్‌లోని సీనియరు ప్రొఫెసర్లు మరియు పరిశోధకుల భాగస్వామ్యంలో విద్యా సేవల కంపెనీ బోధ్‌బ్రిడ్జ్‌ను అభివృద్ధి చేసింది. పిసిటిఎ బోధ్ బ్రిడ్జ్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఎంసిఎంఎఫ్ ఇంగ్లీషు మరియు భారతీయ భాషల ఎడిషన్లు భారతదేశంలోని విద్యా సంస్థలు మరియు వ్యక్తులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది.